క్లుప్తంగా

విశ్రాంత జీవితంలో సమాజసేవ



రమేష్‌రెడ్డిని సన్మానిస్తున్న ఎంఈఓ తదితరులు

మోమిన్‌పేట: విశ్రాంత జీవితాన్ని సమాజ సేవకు ఉపయోగించాలని ఎంఈఓ మల్లేశం పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రం లోని బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యా యుడిగా పని చేస్తూ ఉద్యోగ విరమణ పొందిన రమేష్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. అనం తరం ఆయన మాట్లాడుతూ.. విధుల్లో భాగం గా ఎందరో విద్యార్థులకు పాఠాలు బోధించి ప్రస్తుతం పదవి విరమణ పొందుతున్నారని చెప్పారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యుడు శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు మల్లే శం, చంద్రశేఖర్, నీలాంబిక తదితరులు పాల్గొన్నారు.

దుద్యాల్ ఎంపీఓగా సత్యనారాయణ



నూతన ఎంపీఓను సన్మానిస్తున్న ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శులు

దుద్యాల్: దుద్యాల్ మండల పరిషత్ అధికా రిగా సీనియర్ పంచాయతీ కార్యదర్శి సత్యనా రాయణను నియమిస్తూ బుధవారం కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన ప్రస్తుతం దుద్యాల్ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సత్యనారాయణను ఎంపీడీఓ మహేశ్ కుమార్ సన్మానించారు. కార్యక్రమం లో సూపరింటెండెంట్ శ్రీనివాసులు, పం చాయతీ కార్యదర్శులు మోహన్, రాధ, కృ ష్ణగౌడ్, సూర్యప్రకాశ్, కిషన్, పుష్పలత, శ్రీవాణి, రమేశ్ రాథోడ్, ఆనందం, భరత్ తది తరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

యాలాల ఎస్‌ఐ గిరి



యాలాల: ఏళ్లుగా పరిష్కారం కోసం నిరీ క్షిస్తున్న కక్షిదారులు ఈ నెల 8న చేపట్టే జాతీయ లోక్ అదాల త్‌లో పరిష్కరించుకో వాలని యాలాల ఎస్‌ఐ గిరి సూచించారు. ఉచి త న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తు న్న లోక్ అదాలత్‌లో కక్షిదారులు హాజరై కేసు లను పరిష్కరించుకోవాలన్నారు. రాజీ మార్గ మే రాజమార్గముగా లోక్ అదాలత్ చక్కటి అ వకాశం కల్పిస్తుందన్నారు. మండలంలో కేసు లు ఎదుర్కొంటున్న కక్షిదారులకు ఇప్పటికే సమాచారం అందించినట్లు ఆయన తెలిపారు.

మెనూ ప్రకారం భోజనం

ఎంఈఓ వెంకటేశ్వర్‌రావు



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎంఈఓ వెంకటేశ్వర్‌రావు

బంట్వారం: విద్యార్థులకు మెనూ ప్రకారం భో జనం పెట్టాలని ఎంఈఓ వెంకటేశ్వర్‌రావు సూచించారు. బుధవారం ఆయన మండల పరిధిలోని మాలసోమారం ప్రాథమిక పాఠశా లను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరి శీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. భోజనం రుచికరంగా ఉంటుం దా లేదా అంటూ విద్యార్థులను అడిగి తెలుసు కున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే ధైర్యంగా చెప్పాలన్నారు. విద్యార్థులు నిత్యం పాఠశా లకు హాజరయ్యేలా చూడాలని హెచ్‌ఎంకు సూచించారు. అనంతరం అంగన్‌వాడీ సెంట ర్‌ను సందర్శించి భోజనాన్ని, వంట సరుకు లను పరిశీలించారు. అక్కడే విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

మొయినాబాద్: మొయినాబాద్ మున్సిపల్ కేం ద్రంలోని భరద్వాజ్ కాలనీలో నెలకొన్న సమ స్యలను వెంటనే పరిష్కరించాలని కాలనీవా సులు మున్సిపల్ అధికారులకు విన్నవించారు. బుధవారం భరద్వాజ కాలనీ వెల్ఫేర్ అసోసి యేషన్ సభ్యులు మొయినాబాద్ మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్ జమీర్ హైమద్‌కు వినతిపత్రం అందజేశారు. కాలనీలో మురుగు నీటి సమస్య తీవ్రంగా ఉందని, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో రోడ్లపైనే మురుగు పారుతోందని ఆరోపించారు. వెం టనే పరిష్కరించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో అసోసియేషన్ అధ్యక్షుడు మల్లేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి బి.కుమార్, ఉపాధ్యక్షుడు సయ్యద్ సలీం ఉన్నారు.

ఊపందుకున్న ఉపాధి

- దౌల్తాబాద్‌లో 2,57,000 పనిదినాల లక్ష్యం
- సకాలంలో వేతనాలు అందజేత
- పనులపై కూలీల ఆసక్తి

దౌల్తాబాద్: గ్రామాల్లో వలసలు నివారించి ఉన్న ఊరిలో ఉపాధి కల్పించేందుకు తీసుకువచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు జోరందుకున్నాయి. ఈ పథకం కింద జాబ్‌కార్డు కలిగిన కూలీలకు ఉపాధి కల్పిస్తున్నారు. 2024–25 ఆర్థిక సంవత్సరానికి గాను దౌల్తాబాద్ మండలం లో 2,57,000 కూలీలకు పనిదినాలు కల్పించాలని నిర్ణయించారు. అందులో ఇప్పటివరకు వివిధ గ్రామాల కూలీలకు 29,100 రోజుల పని కల్పించి నట్లు అధికారులు తెలిపారు. ఈ నెలాఖరు వరకు నిర్దేశించిన లక్ష్యం చేరుకుంటామని పేర్కొంటు న్నారు. దీంతో మండలంలోని 7,564 జాబ్‌కార్డు కూలీలు లబ్ధి పొందనున్నారు.

పెరిగిన డిమాండ్

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి పనులు చేసిన భూమి లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీ య భరోసా కింద ఏడాదికి రూ.12 వేలు అంది స్తామని పేర్కొంది. దీంతో గ్రామాల్లో ఉపాధి పను లకు మరింత డిమాండ్ పెరుగుతున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. పనులు ఎప్పుడు ప్రారం భమైతే అప్పుడు వస్తామని కొందరు కూలీలు ఫీల్డ్ అసిస్టెంట్లను కలిసి కోరుతున్నట్లు పేర్కొన్నారు.



గోకఫసల్‌వాద్‌లో ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

రైతులకు తప్పిన భారం

గతంలో తమ పొలాలకు వెళ్లేందుకు రైతులే తలా కొంత నగదు జమ చేసుకుని రోడ్డు వేసుకునే వాళ్లు. ప్రస్తుతం ఉపాధి హామీ కింద ఫార్మేషన్ రోడ్లు నిర్మిస్తుండడంతో అన్నదాతలకు ఆర్థిక భారం తప్పి నట్లయింది.

పథకం కింద చేపడుతున్న పనులు

- ▲ గ్రామాల్లో కాలువలు, కుంటలు, చెరువుల్లో మట్టి పూడికతీత పనులు చేపట్టి నిల్వ పెంచుతు న్నారు. పొలాలకు వెళ్లేందుకు బాటలు నిర్మిస్తు న్నారు.
- ▲ అడవుల్లో వర్షపు నీరు నిలిచేలా కందకాల తవ్వ కాలు చేపట్టడం.
- ▲ గ్రామాల్లో పారిశుద్ధ్య వ్యవస్థ సరిగా లేని కాల నీల్లో కచ్చా డ్రైనేజీలు ఏర్పాటు చేయడం.
- ▲ ఇంకుడుగుంతలు, పశువులకు షెడ్లు నిర్మిస్తున్నా రు. గ్రామానికో నర్సరీ ఏర్పాటు చేసి మొక్కలు పెంచుతున్నారు. వర్షాకాలంలో మొక్కలు నాటేందుకు గుంతలు తవ్వుతున్నారు.

"లక్ష్యాన్ని చేరుకుంటాం

ఉపాధి హామీ పథకం కింద మండలానికి నిర్దేశిం చిన లక్ష్యాన్ని మార్చి వరకు చేరుకుంటాం. గ్రామాల్లో జాబ్‌కార్డు ఉండి అడిగిన వారందరికీ పనులు కల్పిస్తున్నాం. ఉపాధి పనులకు వచ్చే కూలీల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకుంటాం.

– శ్రీనివాస్, ఎంపీడీఓ, దౌల్తాబాద్

పాఠశాలల్లో తరగతి గదులు ప్రారంభం



ప్రాథమిక పాఠశాలలో అదనపు తరగతి ప్రారంభోత్సవంలో సంస్థ ప్రతినిధులు, సిబ్బంది

శంకర్‌పల్లి: హైదరాబాద్ టైటాన్స్ రౌండ్ టేబుల్ 303 ఆధ్వర్యంలో శంకర్‌పల్లి పట్టణం, మండలంలోని రెండు ప్రభుత్వ పాఠశాలల్లో రూ.37లక్షలతో అదనపు తరగతుల నిర్మాణం చేపట్టారు. వాటిని బుధవారం సంస్థ ప్రతినిధులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రూ.30లక్షలతో మూడు అదనపు తరగతి గదులను జెడ్‌ఎఫ్ ఇం డియా ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో, మండలం లోని చెందిప్ప ప్రాథమిక పాఠశాలలో రూ.7లక్షలతో ఒక తరగతి నిర్మాణాన్ని జలదంకి వెంకటకృష్ణ సహ కారంతో నిర్మించినట్లు రౌండ్ టేబుల్ సభ్యులు హర్షి త్‌సేథ్, లోకేశ్‌రెడ్డి, అఖిల్, చైతన్య తెలిపారు. ఇప్ప టివరకు తమ సంస్థ ద్వారా 6,600 అదనపు తరగ తులు నిర్మించామని తెలిపారు. కార్యక్రమంలో జెడ్ ఎఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ కృష్ణస్వామి, ప్రతినిధులు రాకేశ్ మిశ్రా, శివరామ్, పాఠశాల హెచ్‌ఎం ఉదయశ్రీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక దశలోనే వ్యాధులను గుర్తించాలి



మేకకు నట్టల మందు వేస్తున్న డాక్టర్ శ్రావణి

శంకర్‌పల్లి: పశువులకు సీజనల్‌గా వచ్చే వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించి, తగు చికిత్స అందిం చాలని మహారాజ్‌పేట్ పశు వైద్యాధికారి శ్రావణి అన్నారు. బుధవారం మండలంలోని కాకర్లగుట్ట తం డాలో సత్యసాయిబాబ ట్రస్ట్ ఆధ్వర్యంలో పశువు లకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సం దర్భంగా శిబిరంలో 195 పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ చికిత్స, నట్టల నివారణ మందు, పలు మాత్రలను పంపిణీ చేశారు. అనంతరం వైద్యురాలు మాట్లాడుతూ.. తాము ప్రతి నిత్యం అందుబాటులో ఉంటామని, పశువులకు ఏ చిన్న సమస్య ఎదురైనా పశు వైద్యశాలకు తీసుకురావాలని ఆమె పాడి రైతు లకు సూచించారు. కార్యక్రమంలో ట్రస్ట్ నుంచి సైం టిస్ట్ బీ.సీ రామన్న, పశువైద్య సిబ్బంది, రైతులు తది తరులు పాల్గొన్నారు.

జాతీయ మార్కెట్ విధానాన్ని రద్దుచేయాలి



ధర్నాలో మాట్లాడుతున్న పద్మ, నాయకులు

- రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ
- చేవెళ్ల ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా, వినతిపత్రం అందజేత

చేవెళ్ల: కేంద్ర పాలకులు తీసుకొచ్చిన రైతు వ్యతిరేక జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానాన్ని రానున్న అసెంబ్లీ సమావేశాల్లో వ్యతిరేకిస్తూ తీర్మానించాలని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట బుధవారం రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.ప్రభులింగం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జాతీయ వ్యవ సాయ మార్కెట్ విధానాన్ని రద్దుచేయాలని, పంట లకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేయాలని, రుణమాఫీ చట్టాన్ని చేయాలని, విద్యుత్ ప్రైవేటీ కరించొద్దని, కౌలు రైతులకు సంక్షేమ పథకాలన్నిం టినీ వర్తింపజేయాలనే డిమాండ్లతో రాష్ట్ర పార్టీ ఆదే శాలతో ఈ ధర్నా చేపట్టినట్లు తెలిపారు. గతంలో రైతాంగం ఉద్యమించిన ఫలితంగా ఉపసంహరిం చుకున్న ఈ రైతు వ్యతిరేక చట్టాలను తిరిగి దొంగ దారిలో అమలు చేయటానికి కేంద్రంలో ప్రధాన మంత్రి పూనుకున్నట్లు ఆరోపించారు. ఈ విధానా లతో రైతు రక్షణ దెబ్బతినే పరిస్థితి వస్తుందన్నారు. రైతులకు మేలు చేయలేని ఇలాంటి విధానాలను తీసుకురావద్దని వెంటనే వీటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే మళ్లీ రైతులతో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు పి. నాగిరెడ్డి, సుధాకర్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు మాదవరెడ్డి, ఎం. శివుడు, నారాయణ రెడ్డి, సత్తిరెడ్డి, సుభాన్‌రెడ్డి, అంజయ్య, సుధీర్, అమృత, తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత



విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్న మహేందర్‌రెడ్డి

బంట్వారం: పదో తరగతి విద్యార్థులు ప్రణాళికబ ద్ధంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని మర్ప ల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన బంట్వారం కేజీబీవీ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరి యల్ అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమ యాన్ని వృథా చేయకుండా పరీక్షలకు సిద్ధం కావా లన్నారు. కష్టంతో కాకుండా ఇష్టపడి చదివితే పరీ క్షలు బాగా రాస్తారన్నారు. ఏమైనా సందేహాలు ఉం టే ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకటేశం, ఏఎంసీ డైరెక్టర్లు యాదగిరి, నర్సింలు, ఇసాక్, నాయకులు మోహన్‌రెడ్డి, ఎన్.నర్సింలు, రాములు, సుదర్శన్, గిరిదర్, ముజీబ్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

చేవెళ్ల: ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకో వాలని యశోద ఆస్పత్రి వైద్యులు నవీన్‌కుమార్, మౌనిక అన్నారు. మండలంలోని కమ్మెట గ్రామంలో బుధవారం గ్రామానికి చెందిన యువ కుడు శశిధర్‌గౌడ్ ఆధ్వర్యంలో నగరంలోని యశోద ఆస్పత్రి వైద్యుల బృందం ఉచిత వైద్యశిబిరం నిర్వ హించారు. ఈ శిబిరంలో దాదాపు 200ల మంది ప్రజలు హాజరైనట్లు పరీక్షలు చేయించుకున్నారని, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశామని వైద్యులు తెలిపారు. వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేయించిన ఎం.శశిధర్‌గౌడ్ మాట్లాడు తూ.. గ్రామంలోని ప్రజల కోసం ఉచిత వైద్యశి బిరం ఏర్పాటు చేయాలని కోరిన వెంటనే వచ్చిన యశోద ఆస్పత్రి వైద్యుల బృందానికి ప్రత్యేక కృత జ్ఞతలు తెలిపారు. వైద్యుల సలహాల మేరకు ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని సూచిం చారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు, యువకులు ప్రజలు పాల్గొన్నారు.

రేపటి నుంచి ఆలయ వార్షికోత్సవం

కుల్కచర్ల: మండలంలోని బండవెల్కిచర్ల గ్రామ పరిధిలోని శ్రీ రుక్మిణీ పాండురంగ స్వామి ఆలయంలో ఈ నెల 7 నుంచి 9 వరకు వార్షికోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కరణం నాగేశ్వరరావు బుధ వారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతరకు భక్తులు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఆర్‌బీఓఎల్ ఫ్యాక్టరీలో వైద్య శిబిరం

యాలాల: మండలంలోని జక్కేపల్లి శివారులో గల ఆర్‌బీఓఎల్(రాడికల్ బయో ఆర్గానిక్స్ లిమిటెడ్) ఫ్యాక్టరీలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. తాండూరులోని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి సంపూర్ణ సురక్ష కేంద్రం సిబ్బంది, యాలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొని కార్మికులకు వైద్య పరీక్షలు చేశారు. వైద్య శిబిరాన్ని ఫ్యాక్టరీ ఎండీ బయ్యని శ్రీనివా స్‌రెడ్డి ప్రారంభించారు. ఫ్యాక్టరీలోని 112 మం ది కార్మికులకు వైరల్ మార్కర్స్, షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించారు. అనంతరం పలువురు వైద్య సిబ్బంది మాట్లాడుతూ.. సంపూర్ణ సురక్ష కేంద్రం విధులు, ఎయిడ్స్, ఎస్టీఐ నివారణ, ఏఆర్టీ, టీబీ తదితర వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమంలో యాలాల పీహె చ్‌సీ వైద్యురాలు జగదీశ్వరి, శిరీష, ఎస్ఎస్‌కే కౌన్సిలర్లు పర్వతాలు, మేనేజర్ క్రిష్ణవేణి, ఓఆ ర్‌డబ్ల్యూ ప్రకాష్, అనంతప్ప, ఆర్‌బీఎల్ సిబ్బంది ఉన్నారు.

సీసీ రోడ్డు పనుల ప్రారంభం

మర్పల్లి: స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ సహకారం తో మండలాన్ని ఆదర్శంగా తీర్చి దిద్దుతామని కాంగ్రెస్ పార్టీ బ్లాక్–2 అధ్యక్షుడు మల్కనెల్లి కృ ష్ణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల పరి ధిలోని బిల్‌కల్ గ్రామానికి ఉపాధిహామీ పథకం కింద సీసీ రోడ్డుకు రూ.10 లక్షలు మంజూర య్యాయి. దీంతో కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షుడు తుమ్మల సురేష్, సీనియర్ నాయకుడు రాములు యాదవ్‌తో కలిసి ఆయన సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు.



వికారాబాద్‌లో హాల్‌టికెట్ తనిఖీ చేస్తున్న సిబ్బంది



తాండూరు టౌన్: ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద తనిఖీ చేస్తున్న సిబ్బంది



తాండూరు టౌన్: బందోబస్తు పరిశీలిస్తున్న డీఎస్పీ బాలకృష్ణారెడ్డి

ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

- సకాలంలో కేంద్రాల వద్దకు చేరుకున్న విద్యార్థులు
- బందోబస్తు చేపట్టిన పోలీసులు

జిల్లా వ్యాప్తంగా ఇంటర్ ప్రథమ సంవత్సర పరీ క్షలు సజావుగా ప్రారంభమయ్యాయి. బుధవారం ఉదయం 9 గంటలకే విద్యార్థులు పరీక్ష కేంద్రా లకు చేరుకున్నారు. అక్కడ అధికారులు విద్యార్థు లను క్షుణ్ణంగా తనిఖీ చేసి ఎగ్జామ్ హాల్‌లోకి పం పించారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 8,177 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా వీరిలో 7,937 మంది హాజరు కాగా 240 మంది గైర్హాజరైనట్లు జిల్లా ఇంటర్ నోడల్ అధికారి శంకర్ తెలిపారు.

కేంద్రాలకు బస్సులు లేవు

మర్పల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి రోజు నిర్వ హించిన ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగాయి. 208 మంది విద్యార్థులకు గాను 11 మంది గైర్హాజరయ్యారు. పరీక్ష సమయానికి బస్సు సౌకర్యం కల్పించక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డామని విద్యార్థులు వాపోయారు. ఎగ్జామ్ వేళలకు సరిపడా బస్సులు నడపాలని అధికారు లకు విజ్ఞప్తి చేశారు.

46 మంది గైర్హాజరు

తాండూరు టౌన్: ఇంటర్ పరీక్షలకు నిమిషం ఆలస్యం విధానాన్ని ఎత్తేసినప్పటికీ విద్యార్థులు సకాలంలోనే పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. కాపీ యింగ్‌కు ఆస్కారం లేకుండా విద్యార్థులను క్షుణ్ణం గా తనిఖీ చేసి కేంద్రంలోకి పంపారు. తాండూరు పట్టణంలోని ఏడు పరీక్షా కేంద్రాల్లో 1,743 మంది జనరల్ విద్యార్థులను కేటాయించగా 1,706 మం ది హాజరయ్యారు. అలాగే 593 మంది ఒకేషనల్ విద్యార్థులను కేటాయించగా 584 మంది హాజర య్యారు. మొత్తంగా తొలిరోజు 46 మంది విద్యా ర్థులు గైర్హాజరైనట్లు కస్టోడియన్ కృష్ణయ్య తెలి పారు. తాండూరు డీఎస్పీ బాలకృష్ణా రెడ్డి పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించారు. పట్టణ సీఐ సంతోష్ కుమార్, ఎస్సైలు రమేష్, సాజిద్ సిబ్బంది బం దోబస్తు నిర్వహించారు.



పరిగి: పరీక్ష కేంద్రం లోనికి వెళుతున్న విద్యార్థులు

కొడంగల్‌లో..

కొడంగల్ రూరల్: పట్టణంలోని ప్రభుత్వ జూని యర్ కళాశాలలోని రెండు పరీక్ష కేంద్రాల్లో బుధ వారం ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా కొనసాగాయి. మొదటి పరీక్షా కేం ద్రంలో 297మంది విద్యార్థులకుగాను 292మంది హాజరయ్యారని, రెండో కేంద్రంలో 320మంది విద్యార్థులకుగాను 315 మంది హాజరు అయ్యారని చీఫ్ సూపరింటెండెంట్ జి.మదుసూ దన్‌రెడ్డి తెలిపారు. పట్టణశివారులో ఉన్న కస్తూ ర్బాగాంధీ విద్యాలయంలో చదువుతున్న విద్యార్థి నిలు ఓ వ్యానులో పరీక్షా కేంద్రానికి చేరుకున్నారు. పరీక్షా కేంద్రాలను తహసీల్దార్ విజయకుమార్ పరిశీలించారు.

ఐదు కేంద్రాల్లో నిర్వహణ

పరిగి: పట్టణ కేంద్రంలో ఇంటర్ పరీక్షలకు ఐదు కేంద్రాలను ఏర్పాటు చేశారు. 1084 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 1051 మం ది హాజయ్యారు. మొత్తం 33 మంది పరీక్షకు గైర్హా జరయ్యారు. జనరల్ విద్యార్థులతో పాటు ఒకేషన్ విద్యార్థులు 303 మంది పరీక్షకు హాజరయ్యారని అధికారులు తెలిపారు.



వికారాబాద్‌లోని సిద్ధార్థ జూనియర్ కళాశాల కేంద్రం వద్ద విద్యార్థుల కోలాహలం

నవాబుపేటలో..

నవాబుపేట: ఇంటర్ మొదటి సంవత్సరం పరీ క్షలు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించారు. మొత్తం 146 మంది విద్యార్థులకు గానూ 141 మంది హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ సురేశ్వరస్వామి తెలిపారు.

160 మంది హాజరు

మోమిన్‌పేట: మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రారంభ మయ్యాయి. 167 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 160 మంది హాజరయ్యారని ప్రిన్సిపాల్ సుధీర్ తెలిపారు.



కొడంగల్ రూరల్: వ్యాను నుంచి దిగుతున్న విద్యార్థినులు



కొడంగల్ రూరల్: పరీక్ష కేంద్రంలోకి వెళుతున్న విద్యార్థులు